

బీజేపీ శ్రేణులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కడియం శ్రీహరి

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ శ్రేణులు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1 : మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన బీజేపీ శ్రేణులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు బీజేపీ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పుంద్రు నవీన్‌రెడ్డి, కిషన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అక్కిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య తోపాటు 20 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్న ఆధ్వర్యంలో హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో పార్టీలో చేరారు. వీరికి కడియం శ్రీహరి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు.



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరుప్పుల, అక్టోబర్ 1: మండలంలోని ధర్మాపురం పడమటి తండాలో జాటోత్ నరేశ్ భార్య జాటోత్ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబానికి నరేశ్ స్నేహితులు ఆదివారం రూ. 30 వేలు ఆర్థిక సాయం అందించారు. నరేశ్‌తో చదివిన పూర్వవిద్యార్థులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు బాధ్యతగా సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కారుపోతుల నవీన్, జక్కుల కుమార్, పులిగిల్ల వెంకన్న, దూలం నరేశ్, గొడిశాల వెంకన్న, పాలకుర్తి వెంకన్న, తోటకూరి వెంకన్న, చిత్తలూరు అనిల్, నర్ర పెద్దస్వామి, భాస్కర్, సమ్మన్న, జాటోత్ అనిల్ పాల్గొన్నారు.



ప్రోమో ఆవిష్కరిస్తున్న విశ్రాంత కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి

## 'కలి అన్నం-చేపల పులుసు' ప్రోమో ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 1 :జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ (సీసీసీ) ఆధ్వర్యంలో రూపొందించిన 'కలి అన్నం-చేపల పులుసు' డాక్యుమెంటరీ ప్రోమోను విశ్రాంత కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక చైతన్యం, ఆరోగ్య పరిరక్షణ, జానపదాల వంటి ప్రధాన అంశాలతో కార్యక్రమాలు రూపొందించడం కోసం కొత్తగా కల్చరల్ క్రియేటివ్ చానల్ ప్రారంభించినట్లు తెలిపారు. పోషక విలువలున్న కలి అన్నం తిని పాతతరం వారు ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. నేటి తరానికి కలి అన్నం-చేపల పులుసు పరిచయం చేయడానికే యూట్యూబ్‌లో డాక్యుమెంటరీ వీడియో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యుడు రావెల రవి, టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెల శ్రీనివాస్, కవులు కళాకారుల ఐక్య వేదిక కన్వీనర్, జీవై గిరి ఫౌండేషన్ చైర్మన్ జీ కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షుడు పెట్లోజు సోమేశ్వరాచారి, జరసం అధ్యక్షుడు అయిలా సోమనర్సింహాచారి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్, కవులు, కళాకారులు పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయి కిరణ్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, దర్శకుడు పన్నీరు విజయం, వీడియో గ్రాఫర్ నేనావత్ దశరథ, టీజీవీపీ జిల్లా నాయకుడు పిట్టల సురేశ్, పన్నీరు సత్యం పాల్గొన్నారు.

# మత్స్య సిరులు..

- మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి సర్కారు కృషి
- జిల్లాలో 2.72 కోట్ల చేప పిల్లలు పెంచి ఉపాధి కల్పించేలా ప్రత్యేక ప్రణాళిక
- ఇప్పటికే జలాశయాలకు 1.20 కోట్ల సీడ్ పంపిణీ
- దేవాదుల రిజర్వాయర్లు, చెరువుల్లో వదిలేలా అధికారుల కార్యాచరణ

జనగామ రూరల్, అక్టోబర్ 1 : మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ ప్రక్రియ జిల్లాలో జోరుగా సాగుతున్నది. ఈ సంవత్సరం 2.72 కోట్ల చేప పిల్లలను పెంచడమే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 732 చెరువులు, 8 దేవాదుల రిజర్వాయర్లు ఉన్నాయి. వీటిలో చేపల పిల్లల పెంపకానికి కార్యాచరణ చేపట్టారు. ప్రస్తుతం 170 మత్స్య సహకార సంఘాలు ఉండగా, ఇందులో 140 పురుషులు, 30 మహిళా సంఘాలు ఉన్నాయి. వీటిలో సుమారు 16,700 మంది సభ్యులు ఉన్నారు. ఇప్పటికే చెరువుల్లో 1.20 కోట్ల చేప పిల్లలను వదిలారు. ఏటా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను పెంచి మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదారులకు ప్రాధాన్యమిచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం కృషి చేస్తున్నది. మరోవైపు మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుదలకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుండడంతో మేలు జరుగుతున్నది.



శామీర్‌పేట చెరువులో చేప పిల్లలను వదులుతున్న ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు

### సంవత్సరం పొడవునా ఉపాధి..

దేవాదుల రిజర్వాయర్లు, చెరువుల్లో చేప పిల్లలను వదలడంతో అవి పెరిగి మత్స్యకారులకు ఉపాధి అందిస్తున్నాయి. జలాశయాల్లో బంగారు తీగ, రొయ్య, బొచ్చె, రవ్వ, బొమ్మె, కొర్రమీను రకాలకు చెందిన చేప పిల్లలను పెంచుతున్నారు. దీంతో మత్స్యకారులు, వారి కుటుంబ సభ్యులకు సంవత్సరం అంతా ఉపాధి లభిస్తున్నది. దీంతో కోట్లలో ఆదాయాన్ని పొందుతున్నారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న చేపలు ఇక్కడనేగాక పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. చేపలను విక్రయించేందుకు మత్స్యశాఖ మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది. మరోవైపు చేపలు పట్టేందుకు వలలు, రవాణా కోసం ద్విచక్ర వాహనాలు, ఆటోలను సబ్సిడీపై సర్కారు అందిస్తున్నది. మహిళా సొసైటీలను బలోపేతం చేయడానికి రుణాలు ఇస్తున్నది. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను సైతం నిర్వహించి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మత్స్యకారుల కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతున్నాయి.

### మత్స్య సొసైటీలకు చేప పిల్లల పంపిణీ



జిల్లాలో మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నాం. ఈ సంవత్సరం జిల్లాకు 2.72 కోట్ల చేప పిల్లలను కేటాయించాం. వీటిలో ఇప్పటికే జిల్లాలో 1.20 కోట్ల చేప పిల్లలను చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో వదిలాం. మిగిలిన వాటిని వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల బీమా అందుతుంది. ఉచిత చేప పిల్లల పంపిణీని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి.

–బానోత్ నాగులు, జిల్లా మత్స్యశాఖ అధికారి

### మత్స్యకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



గతంలో సాగు నీటి సమస్యతో చెరువులు, జలాశయాల్లో నీరుండేది కాదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ గోదావరి జలాలను బీడు భూములకు మళ్లించడంతో పాటు దేవాదుల రిజర్వాయర్లు, చెరువుల్లో నింపుతున్నారు. దీంతో ఏడాదంతా జలాశయాల్లో నీరుంటున్నది. మరోవైపు మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుండడంతో ఉపాధి లభిస్తున్నది. వర్షాలు సైతం అనుకూలంగా ఉండడంతో చెరువుల్లో నీరుండి చేపలు పెరుగుతున్నాయి. చేపల విక్రయానికి సైతం వాహనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్నది. మార్కెటింగ్ సౌకర్యం సైతం కల్పించడంతో మత్స్యకారులకు ఆర్థికంగా మేలు జరుగుతున్నది. వారి కుటుంబాలు సంతోషంగా ఉంటున్నాయి.

–చినబోయిన రేఖ, ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు

### ఉచితంగా చేప పిల్లలు హర్షణీయం..



మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను అందించడం గతంలో ఎప్పుడూ చూడలే. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ వృత్తిదారులకు అండగా నిలిచారు. ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నారు. దీంతో వీటిని చెరువులు, రిజర్వాయర్లలో పెంచుతున్నాం. సమైక్య రాష్ట్రంలో కరువు నెలకొని మత్స్యకారులంతా ఉపాధి కోసం వలస వెళ్లేవారు. తెలంగాణ వచ్చాక గోదావరి జలాలతో చెరువులు నింపుతున్నారు. దీంతో చేప పిల్లలను పెంచి ఉపాధి పొందుతున్నాం. సీఎం కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం.

– నిమ్మల స్వామి, మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు, శామీర్‌పేట

## 'నడక' పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 1 : జనగామ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ వ్యాసకర్త, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ రచించిన 'నడక-దశాబ్ది గమనం' పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పురపాలక, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రజాస్వామిక, సామరస్య విలువలను ప్రతిబింబించేదిగా ఉందన్నారు. దశాబ్ద కాల తెలంగాణ, రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని విశ్లేషించిన తీరు అద్భుతంగా ఉందన్నారు. ఇందులో ఉన్న వ్యాసాలన్నీ రాష్ట్ర పునర్నిర్మాణానికి ఉపయోగపడే విధంగా ఉన్నాయని మంత్రి కేటీఆర్ కొనియాడారు. దేశ, రాష్ట్ర సామాజిక స్థితిగతులను వ్యాసాలు కళ్లముందు ఆవిష్కరించే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేశపతి శ్రీనివాస్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్, ప్రముఖ పాత్రికేయుడు పరాంకుశం వేణుగోపాల స్వామి, సీనియర్ జర్నలిస్టు ఆసరి రాజు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



శ్రీరాములునాయక్‌ను పరామర్శిస్తున్న మంత్రి దయాకర్‌రావు

## బాధితుడికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 1 : మండలంలోని దేవునిగుట్టతండా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ధరావత్ శ్రీరాములునాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా ఆదివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానాలో చికిత్స పొందుతున్న శ్రీరాములునాయక్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు. బాధితుడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బత్తాయి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గణేశ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 1 : ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కమిటీ అధ్యక్షుడు ఎర్రోజు రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వయో వృద్ధులైన టీ వెంకట నారాయణ, లగిశెట్టి శంకర్ లింగం, కొమురయ్యను సన్మానించారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ శ్రీ సాయి ఆధ్వర్యంలో వయోవృద్ధులు పీ లక్ష్మయ్య, జీఎస్ మల్లారెడ్డిని క్లబ్ అధ్యక్షుడు అంబటి రాజయ్య నేతృత్వంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధుల సౌకర్యార్థం జిల్లాలో రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బస్సు, రైలు ప్రయాణంలో సీనియర్ సిటిజన్లకు రాయితీ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు అల్లాడి ప్రభాకర్ రావు, మేటి లక్ష్మయ్య, పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొరాబ్ వీరన్న, చక్రపాణి, విష్ణుమూర్తి, దుబ్బాక యాదగిరి, చంద్రారెడ్డి, పాపయ్య, వెంకటయ్య, పరమాత్మ, కొయ్యడ అంజయ్య, రామచంద్రం, లక్ష్మీనారాయణ, ప్రసాద్, శంకరయ్య, రమణారెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



వృద్ధులను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

## లక్ష్మీ బరాజ్‌లో తగ్గిన వరద

మహదేవపూర్, అక్టోబర్ 1 : మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో లక్ష్మీబరాజ్‌లో వరద ప్రవాహం తగ్గింది. ఆదివారం బరాజ్ ఇన్‌ఫ్లో 1,08, 500 క్యూసెక్కుల వరద రాగ, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు వదులుతున్నట్లు భారీ నీటి పారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు.